# వంకాయ వంటలు

మహర్షి.

అర్ధరాత్రి పుల్లారావు నిద్రలేచి, మంచం మధ్యలో కూర్చుని ఖళ్ ఖళ్ మని దగ్గుతున్నాడు.

నిద్రా భంగమైన ఆండాళ్ళు చటుక్కున లేచి రపీమని భర్త నెత్తిన మొట్టింది విరాగ్గా. దగ్గుతో మిళితం వేసి బావురుమన్నాడు పుల్లారావు.

"ఆ దిక్కుమాలిన దగ్గు నోటిలోనే దగ్గుకోవ మ్చు కదా! బంగారం లాంటి నిద్రపాడయింది" రుసరుసలాడింది ఆండాళ్ళు. పుల్లారావ్ ఆమె కప్పుకున్న దుప్పటి చెరుని లాగి నోటికడ్డం పెట్టుకుని దగ్గాడు.

"ఖర్మరా భగవంతుడా! దుప్పటి మీ నోటి తుంపర్లకు తడిచి పోతున్నది. అది ఉతకలేక ఛస్తున్నా దేవుడా! నోరు మూసుకుని దగ్గుకోండి" కయ్ మన్నది.

"ఖళ్ .....ఖళ్ కాదే ఆండాళ్ళు. గొంతులో దురద పుడుతోంది కాస్త గోకవే. ఖళ్...ఖళ్" బ్రతిమాలాడు పుల్లారావ్.

"నాన్న కన్నోళ్ళు నా గొంతు కోశార్రా దేవుడోయ్! నన్ను నట్టేట ముంచార్రా నాయనోయ్. మరీ ఇంత తిక్కలోడ్ని నాకు కట్టబెట్టి నన్ను, నా బతుకును నాశనం చేశార్రా బాబోయ్".

ఆండాళ్ళు శోకాలకు పుల్లారావ్ పులిక్కిపడి గబుక్కున ఆమె నోరు నొక్కి "ఖళ్ ...ఖళ్ మని దగ్గి మరీ అంత పెద్దగా ఏడిస్తే నేను రపా కట్టానను కుని అందరూ వస్తారు. మెల్లగా మరీ మెల్లగా అంటే నోటిలోనే ఏడువు. ఖళ్. ఖళ్. ఈ దురద రాత్రి నువ్వు వండిన వంకాయ కూరదనుకుంటాను ఖళ్ ఖళ్" మన్నాడు పుల్లారావు.

"సరి సరి. ఇదివంకాయ కూర దగ్గులా లేదు. నోరు మూసుకుని పడుకోండి" కసురుకున్నది ఆండాళ్ళు.

★★★★

ఆండాళ్ళు ఉదయాన్నే భర్తను కుదిపి, కుదిపి, వూపి, వూపి మరీ లేపింది.

పుల్లారావ్ విసుక్కుంటూ, సణుక్కుంటూ లేచి కూర్చుని "ఏమిటి?" అన్నాడు విసుగ్గా.

"మరీ ప్రొద్దునే నిద్రలో మంచి కల వచ్చిందండి. నేను ఎంచక్కా మంచం దిగకుండా హాయిగా నిద్రపోతున్నానట. మీరేమో ఎంచక్కా అంట్లన్నీ తోమేసి నాకు బెడ్‌కాఫీ తెచ్చారట. ఈ ఒక్క రోజు నా ముచ్చట తీర్చరా?" సన్నాయి నొక్కులు నొక్కింది ఆండాళ్ళు.

"ఛస్తే వేయను" ఖచ్చితంగా చెప్పాడు పుల్లారావ్ నిద్ర పాడయి పోయినందుకు బాధ పడుతూ.

పెళ్ళి చూపులనాడు మా నాయనమ్మ పెద్ద తల్లి కూతురి మూడో మనవరాలి నాలుగో ఆడపడుచు మొగుడిచెల్లెలు చెప్పనే చెప్పింది" మెటికలు విరిచి, మూతి గిరగిరా తిప్పి మరీ అన్నది ఆండాళ్ళు.

"ఏమన్నదేమిటి?" ఆతృతగా అడిగాడు పుల్లారావ్.

"ఆ మొహం చూస్తుంటే అంట్లుతోమే రకంలాలేదు. నువ్వేం సుఖపడతావు అని. కానీ, విన్నానా? ఈనాడు ఇలా బాధలు అనుభవిస్తున్నాను" ముక్కు చీరున చీదింది ఆండాళ్ళు.

"మీరు వున్నారు ఎందుకు? ప్రక్కింటి మీనాక్షి మొగుడు ఉదయాన్నే లేచి ఆయనే ఇంట్లోని పనులన్నీ చేసి పెడతాడట" మూలిగింది కామాక్షి.

"మరింకేం ఆయన్నే వచ్చి మనింట్లో కూడా చేస్తాడేమో అడుగు తృణమో, పణమో యిద్దాం" పుల్లారావ్ తను వేసిన జోక్‌కు తనే మురిసిపోయాడు.

"మీకుళ్ళ జోకులు ఆపి, కాస్త రేషన్‌షాపుకెళ్ళి రేషన్ తీసుకురండి. మొహాన కాసింత కాఫీ తగలేస్తాను" విసుక్కున్నది ఆండాళ్ళు.

"రేషన్ షాపుకా? నా వల్లకాదు" అంటు బద్ధకంగా ముసుగు పెట్టుకోబోయాడు.

దుప్పటి చెరున లాగి "మా నాయనమ్మ చిన్న చెల్లెలు..."

"ఏదో అని వుంటుంది. అయినా సరే నేను తీసుకు రానుకాక తీసుకురాను" ఖచ్చితంగా చెప్పా

◆◆◆

ఆండాళ్ళు భర్తను కుదిపి, కుదిపి, వూపి, వూపి లేపింది.

◆◆◆

◆ ◆ ◆

**అతిథిగా తీసుకెళ్ళి మూడుపూటలా వంకాయవంట తినిపిస్తే రోగం కుదురుతుంది.**

◆ ◆ ◆

డు పుల్లారావు.

“అన్నిటికి అన్నీ చెబుతున్నారు కదా! సరిసరి. ఇవాళ నుండి వరుసగా వారం రోజుల వరకు వంకాయ కూర, వంకాయ పచ్చడి, వంకాయ పులుసు, వంకాయ వేపుదు, వంకాయ పులగం, వంకాయ ఆవు, వంకా.... వంకాయ....వంకాయ ...... వండి దగ్గరుండి మూడు పూటలా బలవంతాన నోట్లో కూరుస్తాను. అప్పుడు కానీ రోగం కుదురుతుంది. ఒళ్ళంతా దురదలు పుట్టి గోక్కోలేక గోలగోల వేస్తూ కోతిలా చిందులేస్తారు. అప్పుడు నాకెంత ఆనందమో!” అన్నది ఆండాళ్ళు సంబరంగా చప్పట్లు కొడుతూ.

“హి.....హి....హి.... నీకు వంకాయతో అన్ని వంటలు వచ్చునని నాకు తెలియనే తెలియదు సుమా! మరీ నీ కింత శ్రమదేనికిచెప్పు. నీకు రేషన్ కావాలి అంతే కదా! ఇదిగో యిప్పుడే వెళుతున్నాను. వెళ్ళనని ఉత్తిగా, ఉత్తుత్తిగా అన్నానంతే! చిలిపి, అన్నీ చిలిపి చేష్టలు” అంటూ ఆండాళ్ళకు కితకితలు పెడుతూ గబగబా లేచి, పళ్ళు పరపరా తోముకుని హడావిడిగా షాపుకెళ్ళేటప్పటికి అక్కడ కొండవీడు చేంతాడంత క్యూ వున్నది. చేతిలో సంచిని ఎండ కుండా నెత్తిన వేసుకున్నాడు.

ఓ గంట సేపటికి పుల్లారావ్ వంతు వచ్చింది. షాపతను కార్డువంక, అతని వంక మార్చి మార్చి చూసి “కార్డులోని ఫోటో మీదేనా? ఇది అచ్చం పోలీస్ స్టేషన్‌లోవుండే దొంగ ఫోటోలా వుంది” అన్నాడు.

“హి...హి...హి.... ఆ ఫోటో నాదే. రేషన్ ఇవ్వండి” అన్నాడు పుల్లారావ్.


“నీ పేరుకు తగ్గట్టే నీ చేష్టలు కూడా పిచ్చి పుల్లాయ్ లా వున్నాయి. గంట సేపట్నుంచి చెమటలు కక్కుకుంటూ నిలబడ్డావ్ బాగానే వున్నది. కానీ నీ రేషన్ కార్డు అవతల వీధిలో రేషన్ షాపుది” అన్నాడు షాపువాడు.

“నీ శ్రాద్ధం పెట్ట. వంకాయతో కొట్టానంటే మొహం వంకాయలా వాచిపోతుంది” కరిచినంత అరచి విసవిసా వెళ్ళిపోయాడు.

పుల్లారావ్ దూరం నుండి చూసి ఏమినా అదృష్టం. క్యూలేదు. ఇవాళ వంకాయ క్యూర తప్పింది అనుకుని ఎగిరి గంతేసి క్రిందపడి కుయ్యో మొర్రో అని లబలబలాడాడు.

దారిన వెళుతున్న ఇద్దరు ముసలాళ్ళు పుల్లారావ్‌ను లేపి “అయ్యో య్యో కాలు బెణికినట్లున్నది. ఇంటి కెళ్ళాక వంకాయ నిప్పులో కాల్చించి కాలు మీద పెట్టుకో నాయనా!” అని సలహా చెప్పి వెళ్ళిపోయారు. పుల్లారావ్‌కు వంకాయ పేరు చెప్పగానే నొప్పి తగ్గిపోయి గబగబా షాపు ముందు కెళ్ళి ఆనందంగా రేషన్ కార్డు అందించి సంచి పట్టాడు.

షాపతను ఎగాదిగా చూసి “అడుక్కునే వాడిలా అలా సంచి పడతావేంటి?” అన్నాడు.




“మరి సంచి పట్టకుండా జేబు పట్టమంటావా?” అన్నాడు పుల్లారావ్.

“మరీ తింగరి మేళంలా వున్నావ్. చదువుకోలేదా?” అన్నాడతను.

“ఎందుకు చదువుకోలేదు? నిక్షేపంలా ఉద్యోగం కూడా చేస్తున్నాను. కావాలంటే వంకాయ మీద వట్టేసి చెబుతాను” అని ఛీ ఛీ వెధవ వంకాయ ఏది మాట్లాడినా వంకాయ పేరే వస్తున్నది అని తిట్టుకున్నాడు.

“ఒకసారి పైకి చూడు” అన్నాడతను.

“పైన వంకాయలు వేలాడుతున్నాయి. ఛీ ఛీ దరిద్రపు వంకాయలు అనుకుని పైకి చూశాను. అక్కడ పెద్ద అక్షరాలతో “నో స్టాక్” అని బోర్డు వేలాడుతోంది వంకాయలా.

“అదేంటండి. షాపు నిండా సరుకుంటే ఆ బోర్డు చూపుతారేంటి?” అనుమానంగా అడిగాడు పుల్లారావ్.

“అదంతేనాయనా. ఏం చెప్పను. కడుపు చింపుకుంటే వంకాయలు కాళ్ళ మీద పడతాయి” అన్నాడు తను కళ్ళు వత్తుకుంటూ.

“అంటే ఏమిటి?” ఆసక్తిగా అడిగాడు పుల్లారావ్.

“ఇవాళ వంకాయ వ్రతమట. అందుకని నా ఇల్లాలు ఆ వ్రతం చేస్తున్నది. ఈరోజు షాపులో ఏమి అమ్మకూడదని ఆంక్షలు విధించింది. ఒకవేళ అమ్మినట్లు తెలిస్తే వంకాయటీ, వంకాయ కాఫీ, వంకాయ పాయసం, వంకాయ పులిహోర, వంకాయ దద్దోజనం చేసి పెడతానని వంకాయ మోగించి మరీ చెప్పింది. అందుకే చూస్తూ చూస్తూ అమ్మి వంకాయకు బలి అవడం ఇష్టం లేక చస్తున్నాను” దిగులుగా చెప్పాడతను.

“తమరు చెప్పేది బాగానే వుంది. మరి నేను రేషన్ తీసుకెళ్ళక పోతే నా భార్య వంకాయ వంకాయ... వంకాయ.... వంకాయ.... వండి పెడుతుందని బెదిరించింది. మరి నాకు దారేది మహానుభావా?” దబ దబా నెత్తి బాదుకున్నాడు పుల్లారావ్.

“మీరు మరీ పుల్లాయ్ లా వున్నారు. రేషన్ షాపులో రేషన్ లేకపోతే వంకాయ వంటలు తిని బాధలు పడాలా ఏమిటి? అదిగో ఆ ఎదురుగా వున్న షాపులో అన్నీ దొరుకుతాయి. తీసుకెళ్ళండి. అది నా బామ్మర్దిదే. నా పేరు చెప్పండి ఓ అయిదు పైసలకు తక్కువ దొరుకుతాయి”

“వంకాయ లాంటి మాట చెప్పారు. అయితే అక్కడా వంకాయ రేటుకే ఛ ఛ రేషన్ రేటుకే దొరుకుతాయా?” ఆశ్చర్యంగా అడిగాడు పుల్లారావ్.

“మరీ వెర్రివెంగళప్పలా మాట్లాడుతారేంటి? వంకాయ వంటల ముందు రేటు ఆలోచిస్తారేంటి? రేటు గురించి ఆలోచించి ఉత్తి చేతులతో ఇంటికెళ్ళి వంకాయ వంటలు తృప్తిగా తినండి” అన్నాడతను.

“ఛస్తే తినను. ఎంత రేటయినా వాటినే తీసుకెళతాను. వంకాయ మీద ఒట్టు” అంటూ గబగబా రోడ్డు దాటుతున్నాడు పుల్లారావ్. ■